# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 407 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.09.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# ములుగు లో రాష్ట్ర మంత్రి సీతక్క విలేకరుల సమావేశం నిర్వహించారు.

# బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి సీతక్క కామెంట్స్

**ములుగు నివాస్ న్యూస్ జూలై 8**

కేటీఆర్ నాతో పెట్టుకుంటే సర్వనాశనం అవుతావు.. నువ్వు మనిషివే అయితే నియోజకవర్గంలో ఏం జరిగిందో నిజాలు తెలుసుకొని మాట్లాడు. ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతావా..? ములుగులో ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన సాగుతోంది.. ఎలాంటి ఇబ్బందులూ, నిర్బంధాలు ఇక్కడ లేవు.. కేటీఆర్ దొర అహంకారం తగ్గించుకో.. నీకు కుల, ధన బలం ఉండొచ్చు. నాకు నియోజకవర్గ ప్రజల బలేముంది. ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధిని చూసి బీఆర్ఎస్ వాళ్లు ఓర్వలేకపోతున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని, సీతక్కపై ఉన్న అభిమానం దెబ్బతీసి అభివృద్ధికి ఆటంక పరచాలని చూస్తున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన హామీలు, ఇచ్చిన ఇండ్లు ఎన్నో లెక్క చూసుకొని రా.. సవాల్ విసుతున్నా.. కేటీఆర్ మిడుతల దండుతో ములుగుపై పడ్డారు. ఓడిపోయిన నాయకులు ములుగు వచ్చి డ్రామాలు చేస్తున్నారు. కనీసం చనిపోయిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించని వారు రోడ్లపై డ్రామాలు చేస్తారా? పోలీసులు శాంతియుత ధర్నాకు అనుమతిస్తే కన్వాయ్ ని అడ్డుకోవాలని కుట్ర చేశారు. కేటీఆర్ నువ్వు నిజంగా మనిషివే అయితే, నీ మనస్సుతో ఆలోచిస్తే, అబద్దాల పునాదులపై నీ పార్టీ పుట్టక పోతే ములుగు నియోజకవర్గంలో ఏం జరిగిందో తెలుసుకో ముందు.. జూలై 6 వరకు మీ బీఆర్ఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎన్ని, మీ పాలనలో మా కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎన్ని చెప్పు. సవాల్ చేస్తున్నా.. మా కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి హింసించారు. దుబాయ్ వేదికగా మీ సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేయిస్తున్నావ్.. ట్విట్టర్ ద్వార అబద్దాలు పెట్టడం మానెయ్.. నిజాలు మాట్లాడు. ములుగు నియోజకవర్గంలో సీడ్ తో నష్టపోయిన 950మందికి కంపెనీల ప్రతినిధులతో నిధులు ఇప్పించేందుకు మంత్రి తుమ్మల, తాను వెళ్తుంటే అడ్డుకోవాలని చూస్తారా.. పదేళ్లలో మీరు ఎందరికి ఇండ్లు ఇచ్చారు.. రాష్ట్రంలో మీ నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని ఎంతో మంది చనిపోయారు. బుట్టాయిగూడెం, చల్వాయిలో చనిపోయిన వారు ఎందుకు చనిపోయారో ముందు కారణాలు తెలుసుకోండి.. మ0తులను పరామర్శించని మీరు, మీ నాయకులు రోడ్లమీదికి వచ్చి డ్రామాలు చేస్తారా? పోలీసు డిపార్ట్మెంట్ లో 90శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారు. వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా బెదిరిస్తారా? సిరిసిల్లలో ఇసుక లారీలతో తొక్కించి చంపిది ఎవరు..? మీ పాలనలో అడ్వకేట్లను చంపింది ఎవరు.? ప్రజలను పొట్టన పెట్టుకుంది ఎవరు.. ఉద్యమ కాలంలో కిరోసిన్ పోసుకొని అగ్గిపెట్ట దొరకని వారు డ్రామాలు చేస్తారా? 1200ల మంది త్యాగాల పునాదుల మీద పదవులు అనుభవించి అందలమెక్కారు. అధికారం కోల్పోయినాక చనిపోయిన వారిని ఆసరాగా చేసుకుంటున్నారు. ముఖ్యంమత్రిని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నవ్. తెలంగాణ పేరుతో త్యాగాల మీద పదవులు పొందిన వారు ప్రజలకు ఏం చేసినవ్.. ప్రజలను ఆత్మహ్యాతలకు ప్రోత్సహిస్తారా? దుర్మార్గపు రాజకీయాలు చేసన్తా రెచ్చగొడుతున్నారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.. మీ పాలనలో బీఆర్ఎస్ నాయకులు వేదిస్తే చనిపోయిన వారు ఎందరో.

మేము ఎవరినీ అరెస్ట్ చేసి జైలుకు పంపలేదు.

ఆదివాసీ గొంతులను నొక్కాలని చూస్తున్నారు. 70ఏళ్ల చరిత్రలో పంచాయతీరాజ్ శాఖకు ఒక కోయ ఆడబిడ్డ మంత్రిగా ఉంటే అక్కసు వెళ్లగక్కుతున్నారు. నాకు ఒక్క అవకాశం వస్తే ఓర్చుకోలేవా కేటీఆర్

నియోజకవర్గంలో నాపై పోటీ చేసిన ప్రతిపక్ష నాయకురాలిని సర్పంచ్ ను చేసింది నేను. పదవుల కోసం ఇతర పార్టీ వైపు పోయిన వారు కూడా మాట్లాడుతున్నారు.

నాపై కేటీఆర్ కు ఎందుకు ఇంత కక్ష.. నియోజకవర్గంలో దందాలు ఉండొద్దని పాలన చేస్తున్నాం. ఎర్రమట్టి క్వారీలు, ఇసుక దందాలతో కోట్లు గడించింది మీరు. ప్రస్తుతం నియోజకవర్గంలో 4మాత్రమే క్వారీలు నడుస్తున్నాయి.. పిస్తోలు తో రియల్ వ్యాపారులు దందాలుచేస్తున్నారు..

ములుగుది ఉద్యమాల చరిత్ర. సమ్మక్క సారలమ్మ, అడవులు, ప్రత్యేక హెరిటేజ్, ఘనమైన చరిత్ర కలిగి ఉంది.

ఎన్నికల కోసమే డ్రామాలు.. ఓట్ల డ్రామాలు మాత్రమే..




తప్పులు ఉంటే నిజాయితీ గా మాట్లాడండి.. టూరిజం, రోడ్లు, డిపో, బస్టాండ్ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం.. ప్రజా హితం కోసం చేస్తున్నం. ప్రజా రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం..

ముఖ్యమంత్రి మనవడికి రామప్ప గుర్తుగా రుద్రదేవ్ అని పేరు పెట్టారు.

నియోజకవర్గంలో 60వేల అప్లికేషన్లు వస్తే 20వేలు నిజమైన లబ్ధిదారులుగా గుర్తించారు అధికారులు. వచ్చినవి 3500లు, మరో 1500 ఐటీవీఏ ద్వారా వచ్చాయి. మంత్రి పొంగులేటి మరో వెయ్యి. మొత్తం 6వేల ఇండ్లు ఇస్తున్నాం. అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. ప్రజలు ఆలోచించాలి. బీఆర్ఎస్ మాయలో పడొద్దు..

కావాలని పోలీసు రాజ్యం అంటున్నారు.. టార్గెట్ చేసి పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నరు..

కేటీఆర్ నువ్వు మనిషివే అయితే వాస్తవాలు, నిజాలు మాట్లాడు.. గొడవలకు కాదు.. సమస్య పరిష్కారానికి కృషి చేయండి.. చిల్లర రాజకీయాలు మాట్లాడొద్దు. నీ చెల్లినే నీమీద మన్ను పోస్తోంది..– నాతో పెట్టుకుంటే సర్వనాశనం అవుతారు. నేను ఒక్క దాన్నే, కుల, దన బలం లేదు.. ములుగు ప్రజలే నా బలం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీల ఆశీస్సులు నాకు ఉన్నాయి. నియోజకవర్గ అభివృద్ధి కి సహకరించండి..

మంత్రి సీతక్క అన్నారు

ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు

పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ములుగు కేంద్రం లో మంత్రి సీతక్క మీడియా సమావేశం

## తప్పుడు ప్రచారం చేస్తే నాశనమైపోతావు కేటీఆర్ అంటూ ఫైర్ అయిన సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ జూలై 8**

చిల్లర రాజకీయాలు మానండి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వివరించండి కేటీఆర్ మీ చెల్లి నీ మీద దుమ్మెత్తి పోస్తుంది.. ఆమె సంగతి ఏందో చూడు నాతో పెట్టుకుంటే నీకు వచ్చేది ఏం లేదు నీలాగా కుల బలము తన బలము అహంకార బలము నా వద్ద లేదు నాకెవరూ లేరు. ఉన్న అన్న కూడా ఉద్యమంలో చనిపోయాడు నాకు నియోజకవర్గమే నాకు అండ ములుగు ప్రజలు దీవిస్తే మంత్రిని అయ్యాను నువ్వు నిర్వహించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు నేను మంత్రయితే కేటీఆర్ తట్టుకోవట్లేదు అభివృద్ధికి అందరూ సహకరించండి అబద్ధపు ప్రచారంతో కేటీఆర్ నాశనమైపోతాడు ఇంట్లో ఆడబిడ్డను నువ్వు కుట్రలు కుతంత్రాలతో వేధిస్తున్నావు ములుగులో ఇందిరమ్మ పాలన ప్రజాస్వామ్య పాలన సాఫీగా సాగుతోంది ఇబ్బందులు నిర్బంధాలు లేవు నా మీద ఉన్న అభిమానాన్ని, ములుగు అభివృద్ధిని అడ్డుకునేందుకు కేటీఆర్ కుట్రలు చేస్తున్నారు పక్క నియోజకవర్గాలలో చిత్తుగా ఓడిపోయి అక్కడ ఎవరు పట్టించుకోక ఇక్కడికి వచ్చి డ్రామాలు చేస్తున్నారు కేటీఆర్ నిజంగా మనిషి అయితే పోలీసు రాజ్యం ములుగులో ఉందని నిరూపిస్తావా? మీ హాయంలో మా కార్యకర్తల మీద ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారు లక్ష్మీదేవి పేట, చల్వాయి తో పాటు ఎన్నో గ్రామాల యువకుల మీద మీరు కేసులు పెట్టి వేధించారు..చర్చకు సిద్ధమా? ములుగు లో శాంతియుత వాతావరణం ఉంది ప్రజాస్వామ్య పాలన కొనసాగుతోంది దొర దురంకారంతో కుట్రలను రాష్ట్ర ప్రజలు ములుగు ప్రజలు అర్థం చేసుకున్నారుమీరు శాంతియుత ధర్నా చేసుకుంటామని చెప్పి మంత్రుల కాన్వాయ్ ని అడ్డుకునే ప్రయత్నం ఎందుకు చేశారు మీకు రాజకీయ డ్రామాలు తప్ప.. బాధిత కుటుంబాలను ఆదుకునే సోయి లేదు ములుగు నియోజకవర్గంలో 90%sc,st,bc పోలీస్ అధికారులు ఉన్నారు వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా మీరు ఆరోపణలు చేస్తున్నారు మీ ఆయనలో ములుగు నియోజకవర్గంలో మీ మంత్రులు పర్యటిస్తే విపక్ష నేతలను హౌస్ అరెస్టులు చేసేవారు తాగడానికి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు మీరు చల్వాయిలో రమేష్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకుంటే.. మమ్మల్ని నిందించడానికి బుద్ధి ఉండాలి ఆ కుటుంబాన్నీ పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చాము మీరు ప్రజలను పొట్టన పెట్టుకుంటే.. మేము కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాము మీ పాలనలో టిఆర్ఎస్ నేతల వేధింపులకు ఎందరో బలయ్యారు సూసైడ్ లేఖలు, సెల్ఫీ వీడియోలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారు సిరిసిల్లలో ఇసుక లారీలతో ప్రజలను తొక్కించి చంపించిన చరిత్ర మీది మంథనిలో అడ్వకేట్ దంపతులను నరికి చంపింది ఎవరు

సిద్దిపేటలో ఆటో డ్రైవర్ శిలాసాగరం రమేశ్ కు డబల్ బెడ్ రూం రాకుండా మీ టీఆర్ఎస్ కౌన్సిలర్ అడ్డుకుంటే సిద్దిపేట కలెక్టరేట్ వద్ద పురుగు మందు తాగి సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు కొత్తగూడెం అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కొడుకు బీఆర్ఎస్ నేత రాఘవేంద్ర వేధింపులు తాళలేక ఓ కుటుంబం సుసైడ్ చేసుకుంది మెదక్ జిల్లా రామాయంపేట లో మీ నేతలు వేధిస్తున్నారని తల్లి, కొడుకు పద్మ,సంతోష్ సెల్ఫీ తీసుకుని పెట్రోల్ పోసుకుని సుసైడ్ చేసుకున్నారు మీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరింపులతో ఖమ్మంలో సాయి గణేష్ అనే యువకుడు సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు ఇలా ఎందరో మీ వేధింపులకు బలి అయితే..

ఆ కుటుంబాను కనీసం పరామర్శించలేదు ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా దూషించే కేటీఆర్ కు సంస్కారం లేదు.. కేటీఆర్ కు ఒళ్లంతా దూరంకారమే ఉద్యమ సమయంలో జనాలను రెచ్చగొట్టి చనిపోయేలా చేసి మీరు మాత్రం అధికారం అనుభవించారు బి ఆర్ ఎస్. పదేళ్ల పాలనలో ములుగులో కనీసం వేయి ఇండ్లు కట్టించి ఇవ్వలేదు.. మీకు మాట్లాడే అర్హత ఉందా? అధికారం కోసం చావులకు ప్రేరేపించిన చరిత్ర మీది






# నేడు శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 8**

ఉ.10గంటలకు ఉండవల్లి నివాసం నుంచి బయల్దేరనున్న సీఎం.
ఉ.11 గంటలకు శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శనం.
మ.12 గంటలకు శ్రీశైలం ప్రాజెక్ట్‌కు చంద్రబాబు.
జలహారతి కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు.
అనంతరం నీటి వినియోగ సంఘాల ప్రతినిధులతో భేటీ.
మ.2:30 గంటలకు అమరావతి చేరుకోనున్న చంద్రబాబు.

# అంతర్జాతీయ సైబర్ మోసాల సిండికేట్ గుట్టు రట్టు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : బ్రిటన్, ఆస్ట్రేలియా పౌరులను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్న 'ఫస్ట్ ఐడియా' సిండికేట్‌కి చెందిన కీలక సభ్యుడు నిషాంత్ వాలియాను సిబిఐ నొయిడాలో అరెస్టు చేసింది. అంతర్జాతీయ సైబర్ మోసాలపై సిబిఐ చేపట్టిన ఆపరేషన్ చక్ర-5లో భాగంగా ఈ చర్య తీసుకున్నారు. ఈ సిండికేట్ సభ్యులు ప్రముఖ బహుళ జాతి కంపెనీల సాంకేతిక సిబ్బందిగా నటిస్తూ విదేశీయులను పరిచయం చేసుకుంటారు. వారి కంప్యూటర్లలో సాంకేతిక సమస్య తలెత్తిందని చెబుతూ దాన్ని బాగు చేసే నెపంతో వారి నుండి డబ్బు వసూలు చేస్తారు. తొలుత ఈ సిండికేట్‌పై కేసు నమోదు చేసిన సిబిఐ, బ్రిటన్‌కు చెందిన నేషనల్ క్రైమ్ ఏజెన్సీ, మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్, ఎఫ్‌బిఐలతో కలిసి పనిచేసింది. సిండికేట్ కార్యకలాపాలు జరిగే ప్రాంతాల్లో సోదాలు చేయగా, అడ్వాన్స్‌డ్ కాలింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బాధితులను మోసం చేయడానికి ఉద్దేశించిన స్క్రిప్ట్‌లు, మోసం, బలవంతపు వసూళ్ళకు సంబంధించిన పత్రాలు తదితరాలు లభ్యమయ్యాయని సిబిఐ తెలిపింది.

# మా పిల్లల కోసమే వున్నాం.. త్వరలోనే ఖాళీ చేస్తాం ! : జస్టిస్ చంద్రచూడ్

న్యూఢిల్లీ :**నివాస్ న్యూస్ ప్రతినిధి** అనుమతించిన గడువును దాటినా అధికారిక నివాసాన్ని ఖాళీ చేయలేదనే విషయమై తలెత్తిన వివాదానికి మాజీ చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సోమవారం వివరణ ఇచ్చారు. తమ సామానంతా సర్దుకుని సిద్ధంగా వున్నామని, త్వరలోనే ప్రభుత్వం తమకు కల్పించిన వసతికి మారిపోతామని చెప్పారు. చంద్రచూడ్ నివాసమున్న అధికారిక బంగళాను త్వరగా ఖాళీ చేసి అప్పగించేలా చూడాల్సిందిగా సుప్రీంకోర్టు అడ్మినిస్ట్రేషన్ కేంద్రాన్ని కోరిన నేపథ్యంలో చంద్రచూడ్ ఈ వివరణ ఇవ్వాల్సి వచ్చింది. గతేడాది నవంబరు 8న ఆయన పదవీ విరమణ చేశారు. ఈ ఏడాది మే 31కల్లా ఆయన ఆ నివాసాన్ని ఖాళీ చేయాల్సి వుంది. తన ఇద్దరు కుమార్తెలు శారీరక వైకల్యంతో బాధపడుతున్నందున వారికి వీల్‌చైర్లలో తిరిగేందుకు అనువుగా వుండే ఇల్లు కావాల్సి వుందని, ప్రస్తుతమున్న ఇంట్లో అలాంటి వాతావరణమే వుంటుందని, ఇప్పుడు వెళ్లే కొత్త ఇంటికి కూడా



ఆ రకంగా అన్నీ తయారుచేయిస్తున్నందున ఆలస్యమైందని చంద్రచూడ్ వివరణ ఇచ్చారు. తన పిల్లలిద్దరూ నెమాలిన్ మయోపతి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్నారని, దీనివల్ల కండరాలు అత్యంత దుర్బలంగా, బలహీనంగా తయారవుతాయని, అందువల్ల వారికి ప్రత్యేక అవసరాలు వుంటాయని, వాటికోసం తల్లిదండ్రులగా తాము ప్రత్యేకంగానే ఆలోచించాల్సి వస్తుందని ఆయన చెప్పారు.

# చేపపిల్లల పంపిణీ ఉందా లేదా?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 8**

సీజన్ మొదలైనా నిర్ణయం తీసుకోని సర్కారు వానకాలం సీజన్ మొదలైనా రాష్ట్రంలో చేపల పిల్లల ఉచిత పంపిణీపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పంపిణీ ఉందా లేదా అని ప్రశ్నిస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వానాకాలం ప్రారంభం కాగానే రాష్ట్ర వ్యాప్తంగా 22 కేంద్రాల్లో చేప విత్తనాల పెంపకానికి చర్యలు చేపట్టేవారని, ఆగస్టులో చెరువులు నిండగానే సహకార సంఘాలకు సరఫరా చేసేవారని గుర్తుచేస్తున్నారు. వీటిని రాష్ట్రంలోని 26,357 చెరువుల్లో చేప పిల్లల విడుదల చేసేవాళ్లమని చెప్తున్నారు. కానీ ఈ ఏడాది చేపల పెంపకంపై ప్రభుత్వం నిర్ణయం కూడా తీసుకోకపోవడంపై మండిపడుతున్నారు. చేప పిల్లలను సరఫరా చేసే ఏజెన్సీలకు ప్రభుత్వం రూ.114 కోట్ల బకాయిలు ఉన్నట్టు మత్స్యశాఖ అధికారి ఒకరు తెలిపారు. 2025-26 సంవత్సరానికిగాను 81 కోట్ల చేపపిల్లల పంపిణీకి ప్రణాళికలు రూపొందించి, ప్రభుత్వానికి పంపించామని, ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆమోదంలో జాప్యం చేస్తున్నదని వాపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక స్వావలంబన లక్ష్యంతో ప్రవేశపెట్టిన పథకాన్ని నీరుగార్చొద్దని సహకార సంఘాలు కోరుతున్నాయి.


# భద్రాచలం రామాలయ ఈవోపై దాడి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జులై 8**

భద్రాచలం రామాలయ భూములు పురుషోత్తపట్నం (ఏపీ)లో కబ్జాకి గురవుతుండగా అడ్డుకున్న ఈవో రమాదేవి ఈవో రమాదేవిపై దాడి చేసిన ఆక్రమణదారులు.. స్పృహ తప్పి పడిపోయిన రమాదేవి గత కొద్దిరోజులుగా ఆక్రమణదారులకు, దేవాదాయ శాఖ ఉద్యోగులకు మధ్య వివాదం అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న దేవాదాయ శాఖ సిబ్బందిపై ఆక్రమణదారుల దాడి.

# కాటికి కడతేర్చిన ఇద్దరు భార్యలు



**జనగామ జిల్లా నివాస్ న్యూస్ జూలై 8**

జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం పిట్టలోని గూడెం లో దారుణ హత్య... భర్తను చంపిన ఇద్దరు భార్యలు... కలియ కనకయ్య (40) అనే వ్యక్తి నీ గొడ్డలితో నరికి చంపిన ఇద్దరు భార్యలు చుక్కమ్మ , గౌరమ్మ ... గతంలో అత్తని హత్య చేయడంతో పగతో హత్య చేసిన ఇద్దరు భార్యలు... సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జైలులో కాకాణికి తోడుగా ఉంటా ప్రసన్న కుమార్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 8**

టీడీపీ ఎం.ఎల్.ఎవ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నానని వైసిపినేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. 'ప్రశాంతి నాపై కేసులు పెట్టినా, కోర్టుకు వెళ్లినా ఫర్వాలేదు. మహిళా కమిషన్కు ఫిర్యాదు చేసినా అభ్యంతరం లేదు. నన్ను అరెస్ట్ చేసి జైలుకు పంపితే కాకాణి గోవర్ధన్ రెడ్డికి తోడుగా ఉంటా' అని ఆయన వ్యాఖ్యానించారు.

# అయిజలో పాఠశాల బస్సు సీజ్..




**జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ జులై 8**

అయిజలోని కాకతీయ ప్రవేటు పాఠశాల బస్సును సీజ్ చేసిన అధికారులు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని కొత్తబస్టాండు సమీపంలో ఉన్న కాకతీయ మెమోరియల్ బస్సును అధికారులు సీజ్ చేశారు. జిల్లా ట్రాన్స్పోర్టు అధికారులు సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేసి... పాఠశాలలకు చెందిన బస్సులను పరిశీలించారు. బస్సుల యొక్క ఫిట్నెస్, అనుమతులు పరిశీలించిన పిదప... పట్టణంలోని కాకతీయ మెమోరియల్ స్కూల్ కు చెందిన బస్సుకు అనుమతులు సక్రమంగా లేని కారణంగా సీజ్ చేసినట్లు డీటీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. TS33T1998 నెంబరు గల బస్సును సీజ్ చేశామన్నారు.

# తొలి వారంలోని నిండుకుండలా నిండిన శ్రీశైలం ప్రాజెక్ట్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 8**

చంద్రబాబు సంకల్పం, ఆ మల్లన్న ఆశీస్సులతో, శ్రీశైలంలో అద్భుత దృశ్యం.. జులై తొలివారంలోనే నిండు కుండలా నిండిన శ్రీశైలం ప్రాజెక్టు.. శ్రీశైలం ప్రాజెక్టు 6,7,8, 11 నెంబర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రి. 4 గేట్ల ద్వారా నాగార్జునసాగర్? కు నీరు విడుదల.

# పథకాల అమలులో లోపాలపై ధ్వజం




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉన్నాయని, అర్హత ఉన్నా పథకాలు రాని పరిస్థితిపై టిడిపి ఎమ్మెల్యేలు జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళశారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ఆర్.శంకరన్ హాలులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కౌలు రైతులకు అసలు రుణాలు ఇవ్వడం లేదని పలువురు ధ్వజమెత్తారు. వాస్తవ సాగుదారులకు కాకుండా భూ యజమానులకే అన్ని సదుపాయాలు దక్కుతున్నాయని, బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో సహకరించడం లేదని ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, దూళిపాళ్ల నరేంద్ర అన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన నిబంధనల వల్ల ఇప్పటికీ అనేక మంది అర్హులకు అన్యాయం జరుగుతోందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత సిలిండర్లకు సంబంధించిన నగదు చాలా మందికి జమకావడం లేదని, కారణమేమిటో ఎవ్వరూ స్పష్టమైన సమాధానం చెప్పడం లేదని అన్నారు. తుళ్లూరు మండలంలో పలువురు విద్యార్థుల తల్లులకు రూ.10 వేలు, 10,900 జమయ్యాయని సంబంధిత వివరాలను ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖాధికారి వివరణిస్తూ ఈ నిధులు కేంద్రం ఇస్తుందని, మిగతా సొమ్ము త్వరలో వారి ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు అందించి బ్యాంకర్లు ద్వారా పంటరుణాలు మంజూరు చేసేలా రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని శ్రావణ్‌కుమార్ కోరారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ రావడం లేదని, రుణాలు అందడం లేదని ఇవ్వన్నీ యజమానులే తీసుకుంటున్నారని, తన నియోజకవర్గంలో 9 వేల మంది కౌలు రైతులున్నారని అంచనా వేయగా 7 వేల మందికి సిసిఆర్‌సి కార్డులు ఇచ్చి 78 మందికి రుణాలిచ్చారని ధ్వజమెత్తారు. దేవదాయశాఖ భూములు సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు బ్యాంకు రుణాలు అందించాలన్నారు. తాడికొండ నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. ఫిరంగపురం చర్చిని, సమీపంలోని కొండవీడు కోటను కలిపి టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ఇందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రుణాలు ఇవ్వకుండా ఎలా ఎగొట్టాలా అని బ్యాంకర్లు ఆలోచించడం తగదన్నారు. నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులు, అనర్హుల వివరాలు స్థానిక అధికారుల వద్ద అందుబాటులో ఉంచాలని, పథకానికి అనర్హతకు గల కారణాలను తెలపాలని కోరారు. గతంలో నిర్వహించిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ వలన అర్హులు సైతం సంక్షేమ పథకాలకు అనర్హులు అవుతున్నారని, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ మార్చాలని కోరారు. అన్నదాత సుఖీభవలో తమ నియోజకవర్గంలో గతేడాది కంటే ఈ ఏడాది 11 వేల మందిని ఎందుకు తగ్గించారని నిలదీశారు. జిల్లా వ్యాప్తంగా 40 వేల మందికి తగ్గించారని అన్నారు. ఇందుకు వ్యవసాయశాఖ అధికారి దాటవేత ధోరణిలో మాట్లాడటంపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఒంటరి మహిళా పెన్షన్లు నిబంధనలు సరళతరం చేయాలని, పెదకాకాని జాతీయ రహదారిపై ప్రమాదాలకు కారణం అవుతున్న భవనం తొలగింపుకు నష్టపరిహారం సమస్యను పరిష్కరించాలని కోరారు. రద్దయిన జల్ జీవన్ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆటోనగర్‌లో మౌలిక సౌకర్యాల అభివృద్ధి చేపట్టాలన్నారు. నగరపాలక సంస్థ తాగునీటి కుళాయిల ఏర్పాటుకు డిపాజిట్ నగదు రూ.5000కు తగ్గించాలన్నారు. బొంగరాలబీడు కార్మికశాఖ స్థలంలో నిర్మించే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని విభాగాలను పూర్తి స్థాయిలో సమగ్రంగా నిర్మించాలని, రైల్వే స్టేషన్లు, ఆటోనగర్ వద్ద అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, మరో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ తన నియోజకర్గం పరిధిలో రహదారుల పక్కన నాటిన ఆస్టోనియా స్కాలరిక్స్ వల్ల పర్యావరణానికి హాని జరుగుతుందని, వాటిని తొలగించాలని కోరారు. రహదారుల పక్కన ఉన్న మిర్చి తొడియాలు రహదారుల పక్కన వేయకుండా, వాటిని తగలబెట్టడం వల్ల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలను పంపిణీ చేయాలన్నారు. కల్తీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలు జరకుండ చర్యలు తీసుకోవాలని, అత్యధిక దిగుబడి వచ్చే ప్రత్యమ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

# గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభించాలిపశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కి మెమోరాండం అందజేసిన విద్యార్థి సంఘాలు...



హనుమకొండ జిల్లా జూలై 8 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హన్మకొండ: బాలసముద్రంలో ఉన్న గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, బాలసముద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్ పునః ప్రారంభించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కి మెమోరాండం అందజేసినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని ఎస్టీ హాస్టల్ లేకపోవడంతో గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చాలని, స్టేషన్ ఘనపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల నుండి గెజిటెడ్ హెచ్ఎం డిప్యూటేషన్ కోచింగ్ సెంటర్లో పని చేస్తున్నా ప్రిన్సిపాల్ ను తొలగించాలని ఎమ్మెల్యే గారికి వివరించామని అన్నారు. అదే విధంగా చింతగట్టు, భట్టుపల్లి లో గిరిజన భవనాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకొచ్చి గిరిజన కోచింగ్ సెంటర్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటిడిఏ పీఓ, డీటీడీవో కు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఆశోకకాలనీలో ఉన్నా ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవనంలో నాలుగు రూంలు గిరిజన శాఖ కోచింగ్ సెంటర్ అభ్యర్థులు వాడుకోవడంతో విద్యార్థులకు గదులు సరిపడక ఇబ్బందులు పడుతుంటే కూతవేటు దూరంలోని ఉన్న ఐటిడిఏ అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. గత పన్నెండు సంవత్సరాల నుండి డిప్యూటేషన్ పై ఐటిడిఏ కార్యాలయంలో, కోచింగ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యాదాద్రి జోన్ లో పని చేయాల్సిన గెజిటెడ్ హెచ్ఎం భద్రాద్రి జోన్ లో కొద్దిగా పైరవీలు చేసుకోని డిప్యూటేషన్ ఆర్డర్ తీసుకోని పని చేస్తున్నారని గుర్తు చేశారు. హన్మకొండ నగరంలోని చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకు ఎస్టీ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్లో అడ్మిషన్ ఇవ్వడం లేదని... ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి , గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానోత్ భాస్కర్ నాయక్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.....

# మొక్కలు మానవాళికి జీవనాధారం: జెడ్పీ సీఈవో మహాలక్ష్మి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన అధికారులు





**నివాస్ న్యూస్ పాల్వంచ**

భావితరాలకు స్వచ్ఛమైన నీరు, గాలి, ఆహారం లభించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భద్రాది జిల్లా సీఈఓ అన్నారు. కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆవరణలో మరియు మైదానంలో సుమారు 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మహాలక్ష్మి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ చెన్నకేశవరావు, ఏపీ ఓ రంగ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కొత్వాల్ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది బాలునాయక్ అంజయ్య,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో జిసిసి ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం!

**10వేల ఉద్యోగాలు కల్పించేలా ఏ ఎన్ ఎస్ ఆర్ సంస్థతో ఎంఒయు**
**జిసిసి, ఐటి రంగాల్లో 5లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం**
**ఏడాదిలోనే గ్లోబల్ ప్లేయర్ లను ఆకర్షించడం మా తొలి విజయం**
**ఎఎన్ఎస్ఆర్ ఎంఒయు కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 8**

బెంగళూరు, 08 జూలై, 2025 గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జి సి సి ఎస్) స్థాపన, నిర్వహణలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఏ ఎన్ ఎస్ ఆర్ సంస్థ విశాఖపట్నంలో GCCs కోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (MoU)పై సంతకం చేసింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఏ ఎన్ ఎస్ ఆర్ సంస్థ మధురవాడ ఐటి క్లస్టర్‌లో అత్యాధునిక జిసిసి ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టనుంది. ఈ క్యాంపస్ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 10వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యుత్తమ ప్రతిభ గల పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవడంలో ప్రపంచస్థాయి సంస్థలకు ఏ ఎన్ ఎస్ ఆర్ మద్దతునిస్తుంది. ఏ ఎన్ ఎస్ ఆర్ సంస్థ సిఇఓ లలిత్ అహూజా మాట్లాడుతూ... ప్రపంచస్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, విజనరీ లీడర్ షిప్ మేలు కలయికగా ఉన్న విశాఖ మహానగరం అద్భుతాలను సృష్టిస్తుంది, విశాఖలో తాము ఏర్పాటుచేసే ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచస్థాయి ప్రతిష్టాత్మక సంస్థలకు గమ్యస్థానంగా మారబోతోందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే నాలుగేళ్లలో ఎపిలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా లక్ష్యం, ఇందులో ఐటి, జిసిసి రంగాల్లోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఇందుకోసం విశాఖ మహానగరం నుంచే మా ప్రయాణం ప్రారంభించాం. దీనిని మేం టార్గెట్ గా మాత్రమేగాక ఒక ఉద్యమంలా స్వీకరించాం. బెంగుళూరు, గోవా నగరాల మేలు కలయిక విశాఖ నగరం. వ్యాపారానికి అనుకూలమైన నగరంగానే గాక ప్రతిభను ఆకర్షించే ప్రాంతంగా విశాఖను తయారుచేయాలన్నది మా విధానం. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. మా ఆర్థిక వృద్ధి వ్యూహంలో జిసిసిలదే కీలకపాత్ర, కొద్దినెలల్లోనే మేము ఈ రంగంలో గ్లోబల్ ప్లేయర్లను ఆకర్షించడం మా తొలి విజయం. జిసిసిలను స్ట్రాటజిక్ హబ్ లుగా మార్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగా టిసిఎస్, కాగ్నిజెంట్ లకు ఎకరా 99 పైసలకే భూములను కేటాయించాం. భారత్ లోని టాప్ - 100 ఐటి కంపెనీలను ఎపికి రప్పించాలన్నదే మా లక్ష్యం.




కేవలం ప్రోత్సహకాలు అందించడమేగాక ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నాం. జిసిసిల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, క్లౌడ్, ఎఐ సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజనీరింగ్ ను బలోపేతం చేస్తూ టాలెంట్ పైప్ లైన్ కోసం పలు కంపెనీలతో కలసి పనిచేస్తున్నాం.

విశాఖ నగరంపై ఇప్పటికే ప్రపంచస్థాయి సంస్థలు దృష్టి సారించాయి. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల తొలిసారిగా అతిపెద్ద డాటా సెంటర్ ను నిర్మించబోతోంది. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సిటీని విశాఖలో అభివృద్ధి చేస్తున్నాం. ఇక్కడ హైపర్ స్కేల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలు, ఎఐ ల్యాబ్ లు, ఎనలిటిక్ హబ్ లు, కంప్యూటింగ్ క్లస్టర్లతో కలసి ఉంటాయి. విశాఖ నగరం ప్రపంచంలోనే డిజిటల్ లీడర్ షిప్ కు సిద్ధం ఉందనడానికి ఇదొక సంకేతం. మేము కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా ఫలితాలపై శ్రద్ధ వహిస్తున్నాం. టిసిఎస్, కాగ్నిజెంట్ రాకతో ఐటి, జిసిసి రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు సాధించాలన్న మా లక్ష్యంలో 12శాతం ఇప్పటికే నెరవేరింది. ఎమర్జింగ్ సిటీస్ ఫ్రేమ్ వర్క్ లో భాగంగా అమరావతి, తిరుపతి, అనంతపురం, కాకినాడ వంటి నగరాల్లో స్మార్ట్ ఇన్ ఫ్రాస్టర్ అభివృద్ధి చేస్తున్నాం. గ్లోబల్ సిటీ విశాఖకు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ కోసం భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. విశాఖ నగరాన్ని ప్రపంచ జిసిసి నూతన రాజధానిగా మార్చేందుకు మాతో కలసి పనిచేయండి. విశాఖలో నూతనాధ్యాయం కోసం మేం చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆఫీస్‌కు దారిలేక !

## బురదలోనే ప్రజా సేవలు..! ములుగు జిల్లా నూగురు వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్లక్ష్యం.. పాఠశాల పిల్లల నుంచి రైతుల దాకా గుంతల్లో పడుతున్న ప్రజల ఇబ్బందులు!





**నివాస్ న్యూస్ వెంకటాపురం ప్రతినిధి జులై 8:**

వెంకటాపురం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉండే దారులు ప్రస్తుతం చెరువుల్లా మారిపోయాయి. వర్షం పడిన ప్రతీసారి ఇక్కడి పరిస్థితి దయనీయంగా మారుతోంది. కనీసం కాల్మార్గం లేని తహసీల్దార్ ఆఫీస్‌కి వచ్చే రైతులు, ముసలివాళ్లు, స్కూల్ పిల్లలు బురదలో మునిగి తిప్పలు పడుతున్నారు. పత్రాలు తడిపోతున్నా, బట్టలు చెదిరిపోతున్నా, తొక్కలేక పొర్లిపోతున్నా – ఇది రోజువారీ కష్టంగా మారింది. బురదలో మెట్టిచే పూరుకుపోతున్న ప్రజలు "ఇది తహసీల్దార్ కార్యాలయం ముందు పరిస్థితి అయితే, మా కాలనీల్లో ఇంకెంత దయనీయంగా ఉంటుందో ఊహించగలిగే పరిస్థితి లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే తహసీల్దార్ ఆఫీస్ ముందు చెరువు లా నిలిచిపోయే నీటి గుంతలు కనీసం పట్టించుకునే గ్రామపంచాయతీ సిబ్బంది లేకపోవడం బాధాకరం. తక్షణమే ఇసుక లేదా గ్రావెల్ రోడ్డుతో మార్గం ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ప్రశ్నలు – అధికారుల ఊసు లేదు!

తహసీల్దార్ కార్యాలయం నిర్మించేటప్పుడు రోడ్డు గురించి ఎందుకు పట్టించుకోలేదు?

మంజూరైన పథకాలు ఏవి? నిధులు ఎక్కడ?

సాక్షాత్తూ మండల మేజిస్ట్రేట్ కూర్చోనే ఆఫీస్‌కి ఇదే పరిస్థితి అయితే... మిగిలిన ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి ఏంటి?

ప్రజల విజ్ఞప్తి:

"ఇది కేవలం రోడ్డు సమస్య కాదు... ఇది ప్రజలపై నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా స్పందించాలి. ఈ పరిస్థితులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి."

వార్తల ముఖ్యాంశాలు:

తహసీల్దార్ కార్యాలయం ముందు చెరువుల్లా మారిన రహదారి

స్కూల్ పిల్లల నుంచి వృద్ధుల వరకు బురదలో మునిగి ప్రయాణం

గ్రామపంచాయతీ సిబ్బందిపై తీవ్ర అసంతృప్తి

ప్రజల డిమాండ్ – వెంటనే తాత్కాలిక మార్గం ఏర్పాటు చేయాలి!

# ఆ 200 ఎకరాలు పునర్దిస్తార జైలుకెళ్తారా

## పచ్చదనం పేరుతో ఆశయం..!
## అటవీ వైపు మాత్రం నిర్లక్ష్యం..!
## ములుగు జిల్లాలో వేల చెట్లను నరికేసి, భూములు కబ్జా
## వెంకటాపురం వీరప్పన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజల విన్నపం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి జూలై 8:**

పర్యావరణ పరిరక్షణ కోసం 18 కోట్ల మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చిన వేళ మరోవైపు ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండలం మరికాల గ్రామ పంచాయతీ పరిధిలోని సుడిబాక గ్రామంలో వేలాది వృక్షాలను విచక్షణ లేకుండా నరికి, టేకు చెట్లు తొలగించి అమ్ముకోవడం, దాన్ని ముసుగుగా 200 ఎకరాల భూమిని బినామీ పేర్లతో కబ్జా చేయడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పర్యావరణాన్ని నాశనం చేస్తూ – ప్రజలకు ఆక్సిజన్ రాహిత్యాన్ని తెచ్చేలా, గిరిజనుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేలా ఈ చర్యలతో వెన్కటాపురం "వీరప్పన్" బేరసారాలు సాగించారని ప్రజలు వాపోతున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ఇది పెద్ద దెబ్బ!

ఈ చెట్ల నరికివేత:

పర్యావరణ సమతుల్యతను విచ్ఛిన్నం చేస్తోంది.

స్థానికుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

గిరిజన చట్టాలకు విరుద్ధంగా భూములు ఆక్రమించబడ్డాయి.

చట్టం బలహీనమా..? లేక నిబంధనలు ప్రస్తుత పాలకులకు వర్తించవా..?

సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి , ఈ అటవీ అక్రమాలపై స్పందిస్తూ "సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం చెట్ల నరికివేత, గిరిజన భూముల కబ్జా తీవ్ర నేరం.

పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, బినామీ పేర్లతో కబ్జా చేసిన భూములను స్వాధీనపరచాలి. షెడ్యూల్ 5 రాజ్యాంగం ప్రకారం గిరిజన రైతులకు పంపిణీ చేయాలి." అని విజ్ఞప్తి చేశారు.

ప్రజల డిమాండ్లు:

1. వేల చెట్లు నరికి అమ్ముకున్న బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
2. బినామీ పేర్లతో కబ్జా చేసిన భూముల్ని ప్రభుత్వం స్వాధీనపరచాలి
3. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరపాలి
4. వాస్తవాలను తేల్చేందుకు ప్రభుత్వ స్థాయి కమిటీ వేయాలి
5. అడవిని పునర్దిస్తారా జైలుకెళ్తారా

వృక్ష నరమేధం వెనుక భూమి దోపిడి – ఎవరిదీ ఈ నల్ల కధనం?

పచ్చదనం నినాదం... వాస్తవం చెట్ల కొలబోత..!

మరుపురాని వీరప్పన్ మళ్లీ వినిపిస్తున్నాడు – వెంకటాపురంలో చెట్లు మాయం, భూముల కబ్జా!

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

## ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోందని ఆరోపణ
## కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్
## గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి
## ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 8**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన




కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

# "పాఠశాల కు గ్యాస్ పొయ్యి, గ్లాసులు వితరణ"

కడియం (తూర్పు గోదావరి) : **నివాస్ న్యూస్ ప్రతినిధి** మండలం లోని పొట్టిలంక ప్రాథమికోన్నత పాఠశాలకు కడియం మండల బిజెపి కమిటీ అధ్యక్షులు బరుసు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో దాతల సహకారంతో డబుల్ గ్యాస్ పొయ్యి, 100 స్టీల్ గ్లాసులు సమకూర్చారు. ఇటీవల కాలంలో మండల బిజెపి కమిటీ తరపున నాయకులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తున్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సదుపాయం, ప్రత్యేక అవసరాలను గుర్తించి సంబందిత అధికారులు దఅష్టికి తీసుకువెళ్లి పరిస్కారానికి కఅషి చేస్తున్నారు. అలాగే అవసరం మేరకు కొన్ని సందర్భాలలో స్వీయ నిధులు వెచ్చిస్తున్నారు. అదేవిధంగా సమాకూర్చిన సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి సోమవారం అందజేశారు. మెండా నాగు, కామిరెడ్డి శ్రీనివాస్ (చిన్న), చిలుకూరు వీరబాబు, కామిరెడ్డి సత్తి పండు, కామిరెడ్డి దుర్గారావు, కొత్తపల్లి గోపి, కొత్తపల్లి శివ దుర్గాప్రసాద్, బీమిరెడ్డి సర్వారాయుడు వితరణ చేసిన వారిలో ఉన్నారు.

# ములుగు జిల్లాలో నకిలీ విత్తనాల మోసం : రైతుల ఆవేదన

## సుప్రీంకోర్టు న్యాయవాది పెట్టా శ్రీనివాసరెడ్డి





ములుగు జిల్లా నూగురు వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం, మంగపేట మండలాల్లోని రైతులు భారీ మోసానికి గురయ్యారు. బహుళజాతీయ కంపెనీల దళారీలు, సంస్థలు, బ్రోకర్లు కలిసి నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులను తీవ్రంగా నష్టపరిచారు.

ప్రజల డిమాండ్: పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి

రైతుల పట్ల మోసానికి పాల్పడిన సంస్థల ప్రతినిధులు, దళారీలు, బ్రోకర్లపై పి.డి (Act )కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. వీరి వల్ల చందర్ రావు, మధు, కృష్ణ అనే రైతులు మరణించారని, వీరికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

చట్టపరమైన చర్యలు: సెక్షన్ 108 BNS Act ప్రకారం కేసు నమోదు

ఈ కేసును సెక్షన్ 108 బి.ఎన్.ఎస్ ( భారతీయ న్యాయ సన్హిత) ప్రకారం నాన్ బెయిలబుల్ గా నమోదు చేసి, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి వినతి పత్రం పంపారు.

బహుళజాతీయ కంపెనీల మోసం: ఇన్స్యూరెన్స్ క్లీమ్ లో భారీ తప్పుడు లెక్కలు

రైతుల పేరుతో కంపెనీలు ఎకరాకు రూ. 5 లక్షల నుంచి 10 లక్షల వరకూ ఇన్స్యూరెన్స్ క్లెయిమ్‌లు చేసుకుని, ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపి ఆర్థికంగా లాభపడుతున్నట్లు రైతుల ఆరోపణ.

పరిహారం డిమాండ్: చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 10 లక్షలు

ఈ మోసంతో చనిపోయిన రైతుల కుటుంబాలకు కనీసం రూ. 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇది కేవలం ఓ సంఘటన కాదు, సీడ్ మాఫియాకు వ్యతిరేకంగా పోరాటం.

ఇంటెలిజెన్స్ విచారణకు విజ్ఞప్తి

రాష్ట్ర ఇంటెలిజెన్స్ ద్వారా సీడ్ మాఫియా, సిండికేట్ ముఠాలపై సవివరమైన విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు – కానీ ఇంకా చర్యల అవసరం

రైతుల పక్షాన నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఇంకా (PD Act) కింద కేసులు నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

# ప్రజా ప్రతినిధుల అనుచరుల చెరలో భూమాత విలవిల..!

## పదవుల వెనుక దౌర్జన్యాల పర్వం - ప్రజల హక్కుల కోసం ప్రజా ధర్మ పార్టీ ధీటైన పోరాటం
## "ప్రజల భూమికి రక్షణగా ప్రజా ధర్మ పార్టీ"
## పదవుల వెనక దాగిన అక్రమ రాజ్యం..!
## ప్రజలకోసం ధర్మ పోరాటం..!" చుంచు కుమార్

**నివాస్ న్యూస్ ఎ హైదరాబాద్ ఎ జూలై 8:**



తెలంగాణలో ప్రజా ప్రతినిధుల అనుచరులు పదవుల అడ్డంగా ప్రజల భూములను ఆక్రమించే దౌర్జన్యాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా ప్రజల భూములపై కన్నేసి వాటిని అక్రమంగా లబ్ధి పొందే కుట్రలు జరుగుతున్నాయని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

" చెట్ల పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారంటే ఏమి రాజ్యం ఇది..!

పదవిలో ఉన్న నేతల పేరుతో భూములు లూటీ చేస్తున్న వారి పెత్తనం ఇక చెల్లదు!" చుంచు కుమార్

ప్రజల భూములను అన్యాయంగా లాక్కోవడాన్ని ఇక సహించం..!

ప్రస్తుతం గిరిజన భూములు, డబ్ల్యూ.ఎల్.సి., భూదాన్, పహాణి భూములు వంటి ఎన్నో ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూములు, అనుచరులు తాము ప్రజాప్రతినిధుల అనుసంధానమని చెప్పుకుంటూ ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. నకిలీ పత్రాలు తయారుచేసి, డబ్బుతో అధికారులు మాయ చేసి రిజిస్ట్రేషన్లు పొందే కుట్రలు రహస్యంగా కాకుండా బహిరంగంగానే జరుగుతున్నాయని పేర్కొన్నారు.

మీ భూమి మీద దౌర్జన్యమైతే..!

ప్రజా ధర్మ పార్టీకి తెలియజేయండి..!

"మీ భూమిని ఎవరైనా దౌర్జన్యంగా ఆక్రమిస్తే

మీరు ధైర్యంగా ముందుకు రండి.

మీ దగ్గర అన్ని సరైన ఆధారాలుంటే

ప్రజా ధర్మ పార్టీ మీ కోసం ధర్మంగా, న్యాయంగా పోరాటం చేస్తుంది." చుంచు కుమార్

పేదల భూములను తప్పుగా ఆక్రమించిన ఘటనలు ఎన్ని చోట్లనైనా జరిగినా, ప్రజా ధర్మ పార్టీ వాటిని విముక్తి చేయించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ వ్యతిరేకత కాదు, ప్రజల హక్కులను నిలబెట్టే పోరాటం అని ఆయన స్పష్టం చేశారు.

ఇది మౌనంగా ఉండే కాలం కాదు – మేధావులు, యువత రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఇదే..!

రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల అనుచరులు భూముల్ని ఆక్రమించడమే కాదు %–% రాజకీయాల పేరుతో ప్రజలను భయపెట్టి, బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

"ఇలాంటి పరిస్థితుల్లో మేధావులు, యువత, విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి,

ప్రజల పక్షాన నిలవాల్సిన సమయం ఇది.

ప్రజా ధర్మ పార్టీ మీ గొంతు, మీ గళం, మీ శక్తి అవుతుంది." చుంచు కుమార్


పిల్లల భవిష్యత్ కోసం, భూముల రక్షణ కోసం... ప్రజలు ధైర్యంగా ముందుకు రండి!

తెలంగాణ ప్రజలకు స్పష్టమైన పిలుపు ఇస్తూ, "మీ భూమిని కాపాడుకోవాలంటే ప్రజా ధర్మ పార్టీని సంప్రదించండి" అని సూచించారు. ప్రజల సమస్యలపై ధర్మబద్ధంగా పోరాడేందుకు పార్టీ సిద్ధంగా ఉందని, ఇది ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు.

# హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో బాంబు బెదిరింపులు

**హైదరాబాద్, నివాస్ న్యూస్**

జూలై 08హైదరాబాద్ లోని రాజభవన్, సిటీ సివిల్ కోర్టు, జింఖానా క్లబ్, సికింద్రాబాద్ సివిల్ కోర్టులలో బాంబులు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్. పోలీసులు బాంబ్, డాగ్ స్క్వాడ్లతో తనిఖీలు చేపట్టారు. 'అన్నా వర్సిటీ పూర్వ విద్యార్థుల' పేరుతో ఈ మెయిల్ వచ్చినట్లు తెలిపిన పోలీసులు




# అమెరికాలో హైదరాబాద్ కుటుంబం సజీవ దహనం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 8

వెకేషన్ కోసం డల్లాస్ కు వెళ్ళిన కుటుంబం.. హైదరాబాద్ కు చెందిన తేజస్విని, శ్రీ వెంకట్, దంపతులతో పాటు ఇద్దరు పిల్లలు మృతి. సెలవులు ఉండటంతో అట్లాంటలోని బంధువుల ఇంటికి కారులో వెళ్ళిన వెంకట్ వారం రోజుల పాటు అట్లాంట నుంచి తిరిగి వస్తుండగా రోడ్ ప్రమాదం అర్ధరాత్రి డల్లాస్ కు తిరుగు ప్రయాణం అయిన వెంకట్ గ్రీన్ కౌంటి ఏరియాలో రాంగ్ రూట్ లో వచ్చి కారును ఢీ కొట్టిన మినీ ట్రకలి ట్రక్ ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు సజీవ దహనం కారు మొత్తం బూడిద కావడంతో ఎముకలను ఫోరెన్సిక్ కు పంపిన పోలీసులు డిఎన్ఎ సాంపిల్ తీసుకొని మృతి దేహాలను అప్పగించనున్న పోలీసులు ఆందోళనలో వెంకట, తేజస్విని కుటుంబసభ్యులు!!

# శ్రీవారి భక్తులకు ఇకపై పుస్తక ప్రసాదం



తిరుమల నివాస్ న్యూస్ జులై 8

అతి త్వరలో శ్రీవారి భక్తులకు పుస్తక ప్రసాదం పంపిణీ మతమార్పిడులు అరికట్టేందుకు టీటీడీ సరికొత్త వ్యూహం దళితవాడల్లో విస్తృతంగా చేతి పుస్తకాల పంపిణీ కంపార్ట్మెంట్లలోనూ నిరంతరం భక్తులకు పుస్తకాల వితరణ టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి


# కేటీఆర్ చేతకానివాడు మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 08

సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు చేతనైతే ముందు.. ప్రతిపక్ష నేత కేసిఆర్ తో ఒక లెటర్ రాయించుకొని రావాలి. బీఆర్ఎస్ నుంచి ఎవరు చర్చకు వచ్చినా సమాధానం చెప్పేందుకు మేము రెడీ. చర్చ అనేది ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో చేస్తారు. కెసిఆర్ తో లెటర్ రాయించుకుని ప్రతిపక్ష నేత హెూదా తీసుకొని కేటీఆర్ చర్చకు రావాలి. మా సీఎం చర్చకి రమ్మన్నది కూడా అసెంబ్లీలోనే. అసెంబ్లీలో చర్చకు రండి ఎవరేంటో మేమేం చేసామో మీరేం చేశారో అంతా చర్చిద్దాం. అసెంబ్లీలో చర్చిస్తే అంత రికార్డయి ఉంటుంది. చేతనైతే అసెంబ్లీలో చర్చకు రావాలి.

# ఇంద్రకీలాద్రిపై శాకాంబరీ ఉత్సవాలు ప్రారంభం



విజయవాడ నివాస్ న్యూస్ జులై 8

బెజవాడ ఇంద్రకీలాద్రిపై శాకంబరి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గమ్మను పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. 50 టన్నుల కూరగాయలు వినియోగించారు. శాకంబరి ఉత్సవాలు జూలై 10తో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యేక దర్శనాలు రద్దు చేశారు.

# ఏసీబీకి చిక్కిన డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 8

ఫిర్యాదిధారునికి చెందిన ఒక కంపెనీకి జి.ఎస్.టి. రిజిస్ట్రేషన్ చేసి నెంబరును పొందడానికి గల ప్రక్రియను ప్రాసెస్ చేయడానికి" ఫిర్యాదుధారుని నుండి రూ.8,000/ – లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్‌లోని మాధాపూర్ ప్రాంతపు ఉప రాష్ట్ర పన్నుల అధికారి – ఎం. సుధ


# తోడు కోసం పెళ్లి చేసుకుంటే రూ.28 కోట్లతో జంప్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 8

తోడు కోసం పెళ్లి చేసుకుంటే రూ.28 కోట్లతో వ్యక్తి పారిపోయిన ఘటన చిత్తూరులో చోటు చేసుకుంది. రాజుపేటకు చెందిన నాగమణి(50) భర్త, కుమారుడు చనిపోయారు. రెండో పెళ్లి కోసం ఆమె ప్రకటన ఇచ్చింది. శేషాపురానికి చెందిన శివప్రసాద్(40) కరోనాతో తన భార్య చనిపోయిందని నమ్మించి ఆమెను పెళ్లి చేసుకున్నాడు. బెంగళూరులో ఆమెకు చెందిన రూ.10 కోట్ల విలువైన భూమి, రూ.15 కోట్ల అపార్ట్‌మెంట్ విక్రయించి, రూ.3 కోట్లు తీసుకుని పారిపోయాడు.

# నేడు సిగాచి పరిశ్రమ ప్రమాద స్థలానికి ఎన్డిఎంఏ ప్రమాద స్థలాన్ని పరిశీలించనున్న బృందం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 8

ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోనున్న ఎన్డిఎంఏ ఎన్ డి ఎం ఏతో పాటు రానున్న ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం నిపుణుల కమిటీతో భేటీ అయ్యే అవకాశం ఇప్పటికే పూర్తయిన శిథిలాల తొలగింపు.

# మహానేతకు జగన్ నివాళి




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 8

దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా వైఎస్సార్ తనయుడు, వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్రెడ్డి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఆయనతో పాటు తన తల్లి విజయమ్మ నివాళి ఘటించారు. ఈ జయంతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఈరోజు వైయస్సార్ జయంతి.

హైదరాబాద్ నివాస్ న్యూస్



జూలై 8 ఈరోజు (జూలై 8) వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి. ఆయన పేరు వినగానే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే అంశాలు – ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర వాహన సేవ, 104 ఆరోగ్య సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్నీ సామాన్యుడి జీవితానికి సంబంధించి. ఆయన ఆవిష్కరించిన పథకాలు ప్రజల జీవితాల్లో తీరని ముద్ర వేసాయి. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో 'ఆరోగ్యశ్రీ' పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది.

వైయస్సార్ నేతృత్వంలో కాంగ్రెస్ విజయం

వైయస్సార్ 2003లో చేసిన పాదయాత్ర ఆయన ప్రజల మనసును గెలుచుకున్న ఘట్టంగా నిలిచింది. దీని ఫలితంగా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తన నిస్వార్థ సేవా ధోరణి, అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందిన వైయస్సార్ 2009లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిచారు. కానీ అదే ఏడాది సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ ప్రజలను విషాదంలో ముంచింది.

రాజకీయ జీవితం – ఓటమికి తావులేని నేత

వైయస్సార్ 31 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓటమిని చూసి చూసి లేరు. ఆయన 6 సార్లు ఎమ్మెల్యేగా, 4 సార్లు ఎంపీగా విజయం సాధించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలపై నిబద్ధతతో పనిచేసిన నేతగా ఆయనకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఆయన జయంతిని సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన సేవలు స్మరించుకుంటూ, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైయస్సార్ చరిత్రలో ఒక వెలుగు బంగారంలా నిలిచిన నాయకుడు.

# మహానేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించును

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.



మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 8

మంగళవారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి – స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జననేత పుట్టిన ప్రాంతాన్ని రుణం తీర్చుకోవాలని ఒక్క రూపాయికి వైద్యం చేయించిన రూపాయి డాక్టర్ గా ప్రజలకు సేవ చేసిన గొప్ప నాయకుడు రుణమాఫీ, ఇందిరా జలప్రభ, 108,102, ఫీజు రిమెంబరస్, ఉపాధి హామీ పథకాలు, ఆరోగ్య శ్రీ, ఇలాంటి పథకాలు ఎన్ని ప్రవేశపెట్టిన మహాత్ముడు దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగపేట మండలం లోని వైయస్సార్ విగ్రహం వద్ద ఉదయం 10.30 గంటలకు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది కావున మండలం లోని.. జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ, అనుబంధ సంఘల నాయకులు తదితరులు హాజరు కావాలి అని కోరుకుంటూ..

# జులై 9వ తారీకు ఘనంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జన్మ దిన వేడుకలు

## రేపటి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించించనున్న రేగ కళ్యాణి

## హాజరుకానున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క



ములుగు నివాస్ న్యూస్ జూలై 8

రేపు అనగా 09.07.2025 రోజున ఉదయం 10 గంటలకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క జన్మ దిన వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అదే విధంగా ఇదే రోజున ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగ కల్యాణి ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుంది కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా బ్లాక్ మండల గ్రామ అధ్యక్షులు అనుబంధ సంఘాల రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కోరుతున్నాం

# కలం కన్నీటి చుక్కలు రాలుస్తూ ఒరిగిపోయింది

సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్



జులై 8 కదిలించే కథనాలను రాసే కలం కన్నీటి చుక్కలను రాల్చుతూ ఒరిగిపోయింది. కుటుంబం దిక్కులేనిది అయింది. యాజమాన్యాలు, ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. జై కొట్టిన జనాలు నాలుగు సంతాప సందేశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి చేతులు దులుపుకున్నాయి. జర్నలిస్టుల జీవితాలు గాలిలో దీపాలు. భరోసా.. భద్రతలేని ఉద్యోగాలు. భార్యల మీద ఈసమెత్తు బంగారం ఉండదు. అద్దె ఇల్లు.. చనిపోతే శవాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని దుస్థితి. సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ శనివారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన కుటుంబ పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఇద్దరు అమ్మాయిలు చదువుకుంటున్నారు. ఒక బాబు ఉన్నాడు. వీరి భవిష్యత్ ఏంటో ఆలోచిస్తేనే బాధనిపిస్తుంది. సొంత ఇల్లులేదు. సొంత ఊళ్లో జాగలేదు. సిరిసిల్లలో అద్దె ఇంట్లో జీవనం సాగించిన ఆయన శవం బంధువుల ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వాహించాల్సిన పరిస్థితి. కొడుకు మృతదేహం వద్ద తల్లి రోదిస్తూ 'కొడుకా ఒక్క రూపాయి సంపాదించుకోలేదు. పూల దండలు సంపాదించుకుంటున్నవారా? కొడుకా.. నీ పిల్లల బతుకు ఏం కావాలిరా.. మాకు అగ్గి పెడుతావనుకుంటే.. మేం నీకు అగ్గిపెట్టాల్సి వస్తుంది కొడుకా..' అంటూ ఏడుస్తుంటే గుండె తరుక్కుపోయింది. జర్నలిస్టు మిత్రులు వృత్తిపరంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. దిక్కుతోచక తనువు చాలిస్తున్నారు.పాత్రికేయ మిత్రులు, నెలవారీ జీతంలేని జర్నలిస్టులు ఆలోచించాలి. ఇతర ఉద్యోగాలు లేదా వ్యాపారాల్లోకి మారిపోవాలి .భార్యాపిల్లల్ని కాపాడుకోవాలి. జర్నలిజం తిండి పెట్టదని తెలుసుకోండి. ఆ ఊబి నుంచి బయటికి వచ్చి స్వయం శక్తితో జీవించేందుకు ప్రయత్నించండి. కాసింత గౌరవమైన మిగులుతుంది. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.

# సాగర్‌ను సందర్శించిన 24 దేశాల ప్రతినిధులు

విజయపురిసౌత్ : నివాస్ న్యూస్ ప్రతినిధి భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ శిక్షణ,పరిశోధన సంస్థలో ఈ నెల 1వ తేదీ నుండి 14వ తేదీ వరకు శిక్షణ పొందుతున్న 24 దేశాలకు చెందిన 37 మంది ప్రతినిధుల బృందం మంగళవారం నాగార్జునసాగర్‌ను సందర్శించింది. ప్రధాన డ్యామ్, జలాశయం, జల విద్యుదుత్పాదన కేంద్రం తదితర ప్రాంతాలను వీరు సందర్శించారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ చరిత్ర గురించి ఇరిగేషన్ అధికారులు వారికి వివరించారు. సాగర్ పర్యటన ఎంతో ఆసక్తిని రేకెత్తించిందని బృందం చెప్పింది. వారి వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు, ఎస్పీఫ్ సిబ్బంది ఉన్నారు.

# బీసీ జాబితాలోకి మళ్లీ 26 కులాలు

**ఏపీకి చెందిన కులాలను గతంలోనే తొలగింపు**
**బహిరంగ విచారణ పూర్తి చేసిన బీసీ కమిషన్**
**ప్రభుత్వానికి నివేదికను సమర్పించేందుకు సిద్ధం**
**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలు బీసీ కులాలు**




హైదరాబాద్, జూలై 8 తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితా నుంచి గతంలో తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చేందుకు సర్కారు సిద్ధమవుతున్నది. ఆ దిశగా ఇప్పటికే బీసీ కమిషన్ సైతం బహిరంగ విచారణను పూర్తి చేసి నివేదికను సిద్ధం చేసినట్టు తెలుస్తున్నది. త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి సమర్పించేందుకు బీసీ కమిషన్ కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వం, రాష్ట్ర బీసీ కమిషన్ చర్యలను బీసీ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

లఅసలు వివాదమేంటంటే!

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటికి మొత్తంగా ఉమ్మడి ఏపీ బీసీ జాబితాలో 156 కులాలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, జాబితాలను యథావిధిగా కొనసాగించుకోవచ్చు, లేదంటే 2 ఏండ్లలోపు మార్పులు చేర్పులు చేసుకోవచ్చని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సూచించింది. అదే క్రమంలో ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో రూపొందించిన బీసీ కులాల జాబితాలో తెలంగాణ ప్రభుత్వం మార్పులు చేసింది. అనంతరామన్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ భౌగోళిక ప్రాంతంలో లేని, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన దాదాపు 26 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించింది. 130 కులాలతో తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితాను రూపొందించింది.

ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సదరు 26 కులాల ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సైతం తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. దీంతో సదరు బీసీ కులాల ప్రతినిధులు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. బీసీ కులాల తొలగింపు అంశాన్ని పరిశీలించాలని తెలంగాణ బీసీ కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బీసీ కమిషన్ ఇప్పటికే ఆ 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చే అంశంపై బహిరంగ విచారణలు చేపట్టి అభిప్రాయ సేకరణను పూర్తిచేసింది. త్వరలోనే చేర్పునకు అనుకూల నివేదికను ప్రభుత్వానికి సమర్పించేందుకు సిద్ధమైనట్టు కమిషన్ వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం కూడా ఇందుకు సానుకూలంగానే ఉందని తెలుస్తున్నది.

వ్యతిరేకిస్తున్న కులసంఘాలు

తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి జాబితాలో చేర్చాలనే ప్రతిపాదనలపై, ఆ దిశగా కమిషన్ చర్యలు చేపట్టడాన్ని పలు బీసీ కులాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా బీసీ ఏ జాబితాలోని కులాలు, సంచార కులాలు ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరుగుతున్నాయి. రాజకీయ దురుద్దేశంతోనే తొలగించిన కులాలను తిరిగి చేర్చాలని ప్రభుత్వం చూస్తున్నదని సంఘాల నేతలు మండిపడుతున్నారు. 'లక్ష లేదా రెండు లక్షలు ఉన్న ఆంధ్రా ఓట్ల కోసం తెలంగాణలోని రెండు కోట్ల జనాభా ఉన్న సామాజికవర్గాన్ని వదులుకుంటారా?' అని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ బీసీ జాబితాలో చేర్చాలని చూస్తున్న 26 కులాలు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతస్థాయిలో ఉన్నాయని వివరిస్తున్నారు. ఉన్నత పదవుల్లో ఆయా కులాలకు చెందిన వారున్నారని చెప్తున్నారు. బీసీ కమిషన్, ప్రభుత్వం అన్యాయం చేస్తే పోరాటానికి సిద్ధమని హెచ్చరిస్తున్నారు.

# కులాన్ని బట్టి లక్షల్లో ధర.. యూపీలో రూ.100 కోట్ల మత మార్పిడి దందా!

**యూపీలో భారీ మత మార్పిడి రాకెట్‌ను ఛేదించిన ఏటీఎస్**
**పీర్ బాబా ముసుగులోని జమాలుద్దీన్ అనే వ్యక్తి అరెస్ట్**
**విదేశాల నుంచి రూ.100 కోట్ల నిధులు వచ్చినట్లు గుర్తింపు**
**నలభైకి పైగా బ్యాంకు ఖాతాల ద్వారా భారీగా మనీలాండరింగ్**
**విదేశీ నిధులతో లగ్జరీ ఆస్తులు, వాహనాలు కొనుగోలు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 8




ఉత్తరప్రదేశ్‌లో పెద్ద ఎత్తున సాగుతున్న అక్రమ మత మార్పిడి రాకెట్‌ను యూపీ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) ఛేదించింది. కులాన్ని బట్టి ధర నిర్ణయించి, డబ్బు ఆశ చూపి హిందూ, ఇతర మతాల వారిని ఇస్లాంలోకి మార్చుతున్న ఓ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ రాకెట్‌కు విదేశాల నుంచి సుమారు రూ.100 కోట్ల నిధులు అందినట్టు గుర్తించడం సంచలనం సృష్టిస్తోంది.

బలరాంపూర్ జిల్లా మధ్‌పూర్ గ్రామంలో గత మూడు, నాలుగేళ్లుగా హజ్రత్ బాబా జమాలుద్దీన్ 'పీర్ బాబా' పేరుతో చంగూర్ బాబా అలియాస్ జమాలుద్దీన్ అనే వ్యక్తి నివసిస్తున్నాడు. హిందూ సూఫీ సాధువుగా నటిస్తూ, అమాయకులను లక్ష్యంగా చేసుకుని మత మార్పిళ్లకు పాల్పడుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈ నెల 5న యూపీ ఏటీఎస్ అధికారులు దాడి చేసి, ఈ రాకెట్‌కు సూత్రధారిగా భావిస్తున్న జమాలుద్దీన్‌తో పాటు, ఆయన భార్య నీటూ అలియాస్ నస్రీన్‌ను కూడా అరెస్ట్ చేశారు.

పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠా మత మార్పిడుల కోసం కులాన్ని బట్టి రేట్లు నిర్ణయించినట్టు తేలింది. బ్రాహ్మణ, క్షత్రియ, సిక్కు మహిళలను ఇస్లాంలోకి మార్చేందుకు రూ. 15-16 లక్షలు, ఓబీసీ మహిళలకు రూ. 10-12 లక్షలు, ఇతర వర్గాల వారికి రూ. 8-10 లక్షలు ఆశ చూపినట్టు అధికారులు తెలిపారు. ఈ రాకెట్‌కు ఇస్లామిక్ దేశాల నుంచి సుమారు రూ. 100 కోట్ల నిధులు అందాయని, వీటిని 40కి పైగా బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. ఈ డబ్బుతో జమాలుద్దీన్ విలాసవంతమైన బంగళాలు, ఖరీదైన వాహనాలు కొనుగోలు చేసినట్టు గుర్తించారు. ఈ ముఠా ఇప్పటివరకు సుమారు 40 మందిని ప్రేమ, డబ్బు ఆశ చూపి లేదా బలవంతంగా ఇస్లాంలోకి మార్చినట్టు ఆరోపణలు ఉన్నాయి. నిందితులు "షిజ్రా-ఎ-తయ్యబా" అనే పుస్తకాన్ని ప్రచురించి ఇస్లాం ప్రచారానికి ఉపయోగించినట్టు వెల్లడైంది. నిందితులపై గోమతీనగర్ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి లక్నో జైలుకు తరలించారు. ఈ మత మార్పిడుల వెనుక ఓటు బ్యాంకు రాజకీయాలు ఉన్నాయని, వందల కోట్ల నిధులతో హిందువులను లక్ష్యంగా చేసుకున్నారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబే ఆరోపించారు.


# ఇంజినీరింగ్ పరేషాన్..!

ఏలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి ఇంజినీరింగ్‌లో బిటెక్ సీట్ల కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం మొదలైంది. రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల ప్రక్రియను పూర్తి చేసి ఈ నెల 22వ తేదీన సీట్ల కేటాయింపు ప్రక్రియ జరగనుంది. దీంతో ఎపిఇఎపి సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో హడావుడి మొదలైంది. తాము కోరుకున్న కాలేజీలో, ఆశిస్తున్న బ్రాంచ్ వస్తుందో, లేదోనని విద్యార్థులు పరేషాన్ అవుతున్నారు. మరోపక్క ఇంజినీరింగ్‌లో హాస్టల్, ఇతర ఫీజుల కింద రూ.లక్షలు వెచ్చించాల్సి ఉండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అప్పుల కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్న పరిస్థితి ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 14 ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో 13,300 వరకూ సాధారణ సీట్లు, ఇడబ్ల్యూఎస్ కోటాలో 1300 సీట్లు మొత్తంగా 14,600 సీట్లు వరకూ ఉన్నాయి. జిల్లాలోని కాలేజీలతోపాటు రాష్ట్రంలోని ఇతర కాలేజీలనూ విద్యార్థులు ఎంచుకునే అవకాశం ఉంది. విద్యార్థులంతా ఎక్కువగా సాఫ్ట్‌వేర్ బ్రాంచ్‌లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనిలో భాగంగా సిఎస్ఇ, ఇసిఇ, ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి బ్రాంచ్‌లవైపు విద్యార్థులు చూస్తున్నారు. ఈ ఏడాది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ సీట్ల కోసం విద్యార్థులు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే చాలా కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లను భర్తీ చేసుకున్న పరిస్థితి నెలకొంది. ఎంసెట్ ర్యాంకు ప్రకారం సీటు రాదని తెలిసిన వారంతా ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటాలో రూ.రెండు నుంచి రూ.నాలుగు లక్షల వరకూ డొనేషన్ కట్టి సీట్లు కొనుగోలు చేశారు. నిబంధనల ప్రకారం ఒక బ్రాంచ్‌కు సంబంధించి 60 సీట్లు ఉంటే వాటిలో 42 సీట్లు ఎపిఇఎపి సెట్ ర్యాంకు ఆధారంగా కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తారు. మిగిలిన 18 సీట్లను మేనేజ్‌మెంట్ కోటాలో డొనేషన్ కట్టించుకుని కేటాయిస్తారు. ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటా సీట్లను చాలావరకూ భర్తీ చేసిన పరిస్థితి ఉంది. సివిల్, మెకానికల్ వంటి కోర్ గ్రూపులను తీసుకునేందుకు విద్యార్థులు ఇష్టపడకపోవడంతో సిఎస్ఇ, ఇసిఇ, ఐటి బ్రాంచ్‌లకు మరింత డిమాండ్ పెరిగింది. దీంతో మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లకు భారీగా వసూళ్లు సాగాయి. వెబ్ ఆప్షన్లలో మొదటి ఆప్షన్‌గా సాఫ్ట్‌వేర్ సంబంధిత బ్రాంచ్‌లను నమోదు చేసుకోవాలని విద్యార్థులు ఆలోచన చేస్తున్నారు. జిల్లాలోని 14 కాలేజీల్లోని 14,600 సీట్లకు జిల్లాలోని విద్యార్థులతోపాటు ఇతర జిల్లాల విద్యార్థులు పోటీ

# జవాను నాగేశ్వరరావుకు తుది వీడ్కోలు

పెదనందిపాడు : నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం రాయినిగూడ వద్ద అద్దంకి -నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెదనందిపాడు మండలం వరగాని గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఉదయగిరి నాగేశ్వరరావు (45), కుమారుడు వెంకట అభిషేక్ (21) మృతి చెందారు. సోమవారం రాత్రే వారి భౌతికకాయాలను వరగానికి తీసుకురాగా మంగళవారం ఉదయం ఎమ్మెల్యే బి.రామాంజనేయులు నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నాగేశ్వరరావు భౌతికకాయంపై రాజస్థాన్‌లోని బీకనీర్ 177 మీడియం రేజిమెంట్ సుబేదారులు బివి రమణ, రవీంద్ర టీం సభ్యులు జాతీయ జెండా ఉంచి, పూలమాలలేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాడు సిఐ జి.శ్రీనివాసరావు, పెదనందిపాడు ఎస్ఐ మధుపవన్ నివాళులర్పించారు. అనంతరం భౌతికకా యాలను ట్రాక్టర్‌పై ర్యాలీగా శ్మశానానికి తరలించారు. వాహనాన్ని దారిపొడవునా గ్రామస్తులు పూలుచల్లి నివాళులర్పించారు. ఎస్పీ కార్యాలయ ఆర్ఎస్ఐ యేసురాజు సిబ్బంది పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇదిలా ఉండగా నాగేశ్వరరావు, వెంకట అభిషేక్ భౌతికకాయాలను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన సందర్భంలో అక్కడ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎమ్మెల్యేకు మృతుల కుటుంబీకులు చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ అంశాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి విచారణ చేయిస్తామని చెప్పారు. సైనికుని కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?




రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.

# నివాస్ సినిమా న్యూస్



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్